
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.6 । కనిష్ఠం 20.9



కామారెడ్డి
జిల్లా వార్తలు

5

మంగళవారం 15 జూలై 2025

నేడు జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి రాక

కామారెడ్డి టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శాఖల మంత్రి, ఇన్‌చార్జి మంత్రి సీతక్క మంగళవారం పర్యటించనున్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశహాల్‌లో సంబంధితశాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం మహిళా సదస్సులో మంత్రి పాల్గొంటారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో..

జిల్లా నాలుగో స్థానం

కామారెడ్డి టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ప్రగతిలో జిల్లా రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచిందని గృహ నిర్మాణశాఖ పీడీ విజయ్‌పాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు నియోజకవర్గాల్లో మొత్తం 11,618 మంజూరు కాగా ఇందులో 5,435 ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇందులో 1,013 బెస్మిట్ లెవల్ వరకు, 65 రూఫ్ లెవల్ వరకు, 30 స్లాబ్ లెవల్ వరకు వచ్చాయని తెలిపారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 చొప్పున బఫర్ జాబితాను గుర్తించి మంజూరుకు సిద్ధంగా ఉంచామన్నారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తర్వాత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం మంజూరు చేయబడిన లబ్దిదారులకు పంచాయతీ సెక్రటరీ/వార్డు ఆఫీసర్ వచ్చి మార్క్ అవుట్ ఇచ్చిన తర్వాతనే ఇళ్లను ప్రారంభించాలని తెలిపారు.



ఆలయంలో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

సిద్ధరామేశ్వర ఆలయంలో భక్తుల పూజలు

భిక్కనూరు, జూలై 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయం అషాఢమాసం సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి ఆలయానికి ఉమ్మడి జిల్లాతో పాటుగా మెదక్ జిల్లా నుంచి భక్తులు చేరుకుని మూలబావి వద్ద స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



లింగంపేటలో కానిస్టేబుళ్లకు సూచనలిస్తున్న ఎస్పీ

పోలీసులు క్రమశిక్షణపై దృష్టి పెట్టాలి

- కేసు దర్యాప్తు పక్రియలో కానిస్టేబుళ్ల పాత్ర కీలకం
- బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధుల్లో అప్రమత్తంగా ఉండాలి
- వీపీవోలు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించాలి
- ఎస్పీ రాజేష్‌చంద్ర

లింగంపేట, జులై 14 (ఆంధ్రజ్యోతి) : పోలీసులు విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతపై దృష్టి పెట్టాలని ఎస్పీ ఎం. రాజేష్‌చంద్ర అన్నారు. ఆయన సోమవారం లింగంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లోని రోల్‌కాల్‌ను పరిశీలించి, హాజరైన సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. మానవ వనరుల పూర్తిస్థాయి వినియోగం రోల్‌కాల్ ప్రాముఖ్యతను వివరించారు. ఇది సిబ్బంది నిబద్ధతను, క్రమ శిక్షణను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలియజేశారు. దర్యాప్తు పక్రియలో కానిస్టేబుళ్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ప్రతీ కేసును నిజాయితీతో, నైపుణ్యంతో సమగ్రంగా విచారించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతీ పోలీసు అధికారిపై ఉందన్నారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులపై వేగంగా స్పందించి తక్షణమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన పోలీసింగ్ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధుల్లో ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చర్యలపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, వీపీవోలు తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా భావిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని ఆయన తెలియజేశారు. డయల్ 100 ద్వారా అందే ఫిర్యాదులపై వేంగంగా సమర్థవంతంగా స్పందిస్తూ ప్రజలకు విశ్వాసం కలిగించేలా అధికారులు చూడాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎస్సై ప్రదీప్‌కుమార్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించేనా?





కామారెడ్డి జీజీహెచ్ ఆసుపత్రి

- జిల్లాలో నెలకొన్న అనేక సమస్యలు
- యూరియా కొరత, రైతుల ఇబ్బందులు
- పంచాయతీ రోడ్లకు మోక్షం కలిగేనా?
- ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో పంచాయతీలకు పక్కా భవనాలు కరువు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అరకొర వైద్య సేవలు
- కామారెడ్డి పట్టణ కేంద్రంలో నెలకొంటున్న తాగునీటి సమస్య
- ఏళ్లుగా అసంపూర్తిగానే సమీకృత మార్కెట్ భవనాలు
- మొదటిసారిగా జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క రాక
- జిల్లా అధికారులతో సమీక్షించనున్న మంత్రి

కామారెడ్డి, జూలై 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నెలకొంటున్న పలు సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వానాకాలం సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత నెలకొంటుంది. యూరియా కోసం సొసైటీల వద్ద బారులు తీరుతున్నారు. జిల్లాలో ఇప్పటికీ పలు గ్రామాల్లోని పంచాయతీలకు పక్కా భవనాలు లేక శిథిల భవనాల్లోనే పాలన కొనసాగుతున్నాయి. మరికొన్ని గ్రామాల్లో పంచాయతీ రోడ్లకు మోక్షం కలగడం లేదు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల పోస్టులు ఖాళీగా ఉండడంతో కేంద్రాలపై పర్యవేక్షణ లేకుండా పోతోంది. కామారెడ్డి పట్టణ కేంద్రంలో తాగునీటి సమస్య నెలకొంటుంది. అన్ని పట్టణాల్లో సంవత్సరాల తరబడి సమీకృత భవనాల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయి అసంపూర్తిగా ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు వైద్యసేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. ఇలా తదితర సమస్యలపై ప్రజలు ఏకరువు పెట్టినా పరిష్కారం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి మొదటిసారిగా జిల్లాకు రానున్నారు. పలు సమస్యలపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించనున్నారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కారిస్తారని ప్రజలు ఆశలు పెట్టుకుంటున్నారు.

యూరియా కొరత

వానాకాలం పంటల సాగు ప్రారంభమై నెలన్నర గడుస్తోంది. ఇప్పటికే జిల్లాలో రైతులు విస్తారంగా పంటలు సాగు చేస్తున్నారు. సుమారు 2 లక్షల ఎకరాలకు పైగా పంటలు సాగవుతున్నాయి. అయితే రైతుల నుంచి ఎరువుల కోసం డిమాండ్ నెలకొంటుంది. ప్రధానంగా యూరియా కోసం రైతులు సొసైటీల వద్ద బారులు తీరుతున్నారు. జిల్లాకు తగిన స్థాయిలో యూరియా రాకపోవడంతో కొరత నెలకొంటున్నట్లు తెలుస్తోంది. సుమారు 3 వేల మెట్రిక్ టన్నులకు పైగా యూరియా ఇప్పటి వరకు వచ్చినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. జూలై నెలకు సంబంధించి కోటా పూర్తిస్థాయిలో రాలేదని తెలుస్తోంది. దీంతోనే కొరత నెలకొంటున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయితే రైతులు సైతం మోతాదుకు మించి యూరియాను వినియోగిస్తున్నారని అవసరం మేరకు తీసుకువెళ్లాలని అధికారులు సూచిస్తున్నా రానున్న రోజుల్లో ఎక్కడ యూరియా దొరకదోనని రైతులు తీసుకెళ్తున్నట్లు తెలుస్తోంది.

పంచాయితీలకు పక్కా భవనాలు కరువు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో మొత్తం 536 గ్రామ పంచాయతీలు (మిగతా 8వ పేజీలో)



కామారెడ్డిలో మున్సిపల్ ద్వారా సరఫరా చేస్తున్న నీరు (ఫైల్)



నడిమితండాలో అద్దె ఇంట్లో కొనసాగుతున్న పంచాయతీ భవనం

జ్ఞాన కేంద్రాలకు సెస్సు గ్రహణం

- గ్రంథాలయ సెస్సు చెల్లింపుల్లో జాప్యం
- బాన్సువాడ మండలంలో 25 గ్రామ పంచాయతీలు
- బాన్సువాడ శాఖలో 25 వేల 871 పుస్తకాలు
- గ్రంథాలయ నిర్వహణపై ప్రతికూల ప్రభావం

7

గల్లీకో మద్యం దుకాణం

- ఎల్లారెడ్డిలో 60కిపైగా బెల్టు షాప్‌లు
- వైన్స్‌ల పేరుతో స్కానర్ల ఏర్పాటు
- విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్, పోలీసు అధికారులు

7

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అనుమతులు ఇవ్వాలి



మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

దోమకొండ, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాకు అనుమతులు ఇవ్వాలని ఎలాంటి ఆటంకాలు కల్పించవద్దని దోమకొండ మండల అధికారులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అనుమతి ఇవ్వడం లేదని ఇసుక సరఫరా లేక ఇళ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయని, లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారని టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు తదితరులు సోమవారం షబ్బీర్‌అలీ దృష్టికి తీసుకెళ్లారు. ఇసుక సరఫరా లేక ఇళ్ల నిర్మాణాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని మాజీ మంత్రికి విన్నవించారు. ఇసుక అందుబాటులో లేక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతి మందగించిందన్నారు. వెంటనే షబ్బీర్‌అలీ దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎమ్మార్వో, ఇతర అధికారులకు ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రాకుండా చూడాలని, అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీగల తిరుమలగౌడ్, సొసైటీ చైర్మన్ నాగరాజు, మాజీ సర్పంచ్ నల్లపు అంజలిశ్రీనివాస్, పన్యాల ముత్యంరెడ్డి, ఆడం శంకర్‌రెడ్డి, అబ్రబోయిన స్వామి, బంగారు రాజు, అబ్రబోయిన రాజేందర్, రావులపల్లి నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

భిక్కనూరు: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. సోమవారం భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపరి భీంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి షబ్బీర్‌అలీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే మాటమీద నిలబడే పార్టీ అని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దాదాపు అన్నిసీట్లను కైవసం చేసుకుంటుందన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కుంట లింగారెడ్డి, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ స్వామి, కూర్ల సిద్దయ్య, బాబుమియా, ధర్మయ్య, సిద్దరాములు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు 15,302 కొత్త రేషన్‌కార్డులు

- అత్యధికంగా బిచ్కుందలో 1,279 కార్డులు మంజూరు
- అత్యల్పంగా నాగిరెడ్డిపేటలో 78 కార్డులు
- పాత రేషన్ కార్డుల్లో 48,971 మంది పేర్లు నమోదు

కామారెడ్డి టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించింది. కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేసింది. జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 15,302 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ ఆమోదించింది. కామారెడ్డి నియోజకవర్గంలో 4,358, బాన్సువాడ నియోజకవర్గంలో 1,599, జుక్కల్‌లో 4,762, ఎల్లారెడ్డిలో 4,583 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డుల్లో కొత్తగా 48,971 మంది పేర్లు నమోదయ్యాయి.

మండలాల వారీగా మంజూరైన రేషన్‌కార్డులు

జిల్లా వ్యాప్తంగా 15,302 కొత్త రేషన్‌కార్డులు మంజూరు కాగా ఇందులో అత్యధికంగా బిచ్కుందలో 1279, అత్యల్పంగా నాగిరెడ్డిపేటలో 78 కొత్త రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. బాన్సువాడ మండలంలో 1,039, బీర్కూర్‌లో 215, నస్రూల్లాబాద్‌లో 345, జుక్కల్‌లో 925, డోంగ్లీలో 312, మద్నూర్‌లో 795, మహమ్మద్‌నగర్‌లో 145, నాగిరెడ్డిపేటలో 156, పెద్దకొడప్‌గల్‌లో 565, పిట్లంలో 585, కామారెడ్డిలో 1037, భిక్కనూరులో 348, బీబీపేటలో 555, దోమకొండలో 352, మాచారెడ్డిలో 968, పల్వంచలో 205, రాజంపేటలో 893, ఎల్లారెడ్డిలో 645, గాంధారిలో 1165, లింగంపేటలో 728, రామారెడ్డిలో 630, సదాశివనగర్‌లో 587, తాడ్వాయిలో 750 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయి.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

ప్రజావాణిలో వచ్చిన

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా పరిష్కారం చూపాలని సూచించారు. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన గోదాం నుండి విపరీతంగా లక్కపురుగులు వస్తున్నాయని గ్రామస్తులు ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌చందర్‌నాయక్, ఏవో అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటేషన్ పోస్టర్ ఆవిష్కరణ

నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటేషన్ పోస్టర్‌ను కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టరేట్ ఆశీష్ సాంగ్వాన్, విద్యాశాఖ అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ,వ్యర్థాల వేరుచేయడం వంటి పద్దతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలని తెలిపారు.

కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్డీవో



కలెక్టర్‌ను కలిసిన ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి

ఎల్లారెడ్డి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ఆర్డీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పార్థ సింహారెడ్డి సోమవారం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌ను మర్యాద పూర్వకంగా పూల మొక్కను ఇచ్చి కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని వాటితో పాటు ఇతర రెవెన్యూ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు సక్రమంగా చేయాలని ఆర్డీవోకు సూచించారు.

టైగర్.. టెన్షన్!



- రామారెడ్డి, మాచారెడ్డి అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచారం
- భయాందోళనలో అటవీ ప్రాంత గ్రామ ప్రజలు
- ఇప్పటికే రెండు ఆవులపై దాడి చేసిన పెద్దపులి
- పెద్దపులి కోసం కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

కామారెడ్డి, జూలై 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రామారెడ్డి, మాచారెడ్డి మండలాల పరిధిలో గల అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. అటవీ ప్రాంత గ్రామాలు తండావాసుల్లో పెద్దపులి భయం పట్టుకుంది. ఇప్పటికే అడవిలోకి వెళ్లిన రెండు ఆవులపై పెద్దపులి పంజావిసిరి చంపింది. దీంతో గ్రామాలు, తండాలపై ఎక్కడ దాడి చేస్తుందోనని స్థానికులు ఆందోళన నెలకొంటుంది. మరోపక్క పెద్దపులి కోసం జిల్లా అటవీశాఖాధికారులు అటవీ ప్రాంతంలో రిస్క్యూ ఆపరేషన్ చేపడుతున్నారు. డ్రోన్‌లు, ట్రాకింగ్ కెమెరాలతో పులి జాడ కోసం అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. మరోవైపు పెద్దపులిపై విషప్రయోగం జరిగిందనే ప్రచారంతో పులి జాడకోసం అధికారులు అన్వేషణ కొనసాగిస్తున్నారు. పులి బతికే ఉందా చనిపోయిందా అనే అనుమానాలను అటవీశాఖాధికారులను వెంటాడుతున్నాయి. పులి జాడ తెలిస్తే తప్ప స్పష్టత వచ్చే అవకాశం లేదు.

నాలుగు రోజుల కిందట జిల్లా అడవుల్లోకి పెద్దపులి

కొమురంభీం జిల్లా సిర్పూర్ అటవీప్రాంతం నుంచి నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి, సిరికొండ అటవీప్రాంతాల మీదుగా కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి, మాచారెడ్డి అటవీప్రాంతాల్లోకి పెద్దపులి గత నాలుగు రోజుల కిందట వచ్చినట్లు అటవీ అధికారులు గుర్తించారు. రెండ్రోజుల కిందట రామారెడ్డి మం డలం రెడ్డిపేట,స్కూల్‌తండా ప్రాంతంలో మహిపాల్ అనే వ్యక్తి చెందిన ఆవుపై దాడిచేసి చంపడంతో స్థానికులు అటవీఅధికారులకు సమాచారం అందించారు. అధికారులు అక్కడికి చేరుకుని పులి పాదముద్రలు సేకరించి పెద్దపులి సంచరిస్తున్నట్లుగా నిర్ధారించుకున్నారు. సోమవారం పెద్దపులిని గుర్తించేందుకు అడవిలో రెస్క్యూ ఆపరేషన్‌ను అధికారులు చేపట్టారు. సిరికొండ, ఇందల్‌వాయి,కామారెడ్డి నుంచి మూడు బృందాలు పులి కోసం అధికారులు అటవీలో అన్వేషణ కొనసాగిస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో 6 ట్రాక్ కెమెరాలను ఏర్పాటుచేశారు. 2 డ్రోన్ కెమెరాలతో అడవి మొత్తాన్ని గాలిస్తున్నారు. జిల్లా అటవీశాఖాధికారి నిఖిత పర్యవేక్షణలో అటవీ అధికారులు పెద్ద పులికోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖాధికారి నిఖిత మాట్లాడుతూ పెద్దపులి ఆవుపై దాడిచేసిందని సమాచారం రాగానే మా అధికారులు,సిబ్బంది రెస్క్యూఆపరేషన్ చేపట్టారు. వారం రోజుల క్రితమే సిరికొండ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లుగా పాదముద్రలు బయటపడడంతో అన్ని అటవీప్రాంతాల్లో అధికారులను అప్రమత్తం చేశాం. ప్రస్తుతం మూడు బృందాలు పెద్ద పులి కోసం వెతుకుతున్నాయి. పులిపై విషప్రయోగం జరిగిందనేది స్పష్టంగా చెప్పలేం. ఆవుపై మందు చల్లానని మహిపాల్ అనే వ్యక్తి ఒప్పుకున్నాడు. శాంపిల్స్ సేకరించి ఫోరెన్సిక్‌కు పంపించాం. పులికి ఏమి జరిగి ఉండదని భావిస్తున్నాం. గత 50 ఏండ్లుగా జిల్లాలో పెద్దపులి సంచారం లేదు. చిరుతలు, ఎలుగుబంట్లుమాత్రమే ఉన్నాయి. పెద్దపులి వస్తే దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. ప్రజలేవరు అటవీ ప్రాంతాలవైపు వెళ్లవద్దని సమాచారం ఇచ్చాం. పులి కనిపిస్తే అటవీ అధికారులకు సమాచారం అందించాలని ఆమె తెలిపారు.



పెద్దపులి పాదాలను గుర్తిస్తున్న అధికారులు

వనమహోత్సవంలో భాగస్వాములు కావాలి

● రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



మొక్కలు నాటుతున్న అన్వేష్‌రెడ్డి

వేల్పూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామంలో పెద్దమ్మ ఆలయం ఆవరణలో ఆయన మొక్కలునాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతీ ఒక్కరు గుర్తించి విధిగా మొక్కలు నాటుతూ వాటి సంరక్షణ బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలన్నారు. మొక్కల వల్ల పర్యావరణం సమతూల్యం కాపాడడంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. ప్రతీ జీవికి ప్రాణాయువు అందిస్తాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సాయిలు, సుకేష్, ఏపీవో అశోక్, కార్యదర్శి నవనీత, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, నాయకులు టక్కరి గంగాదర్, గట్టువతల నర్సారెడ్డి, మండల బోజన్న, చక్రపాణి, నర్సయ్య, చిన్న ముత్తెన్న, అంగన్‌వాడి టీచర్లు, ఆశవర్కర్లు, పెద్దమ ఆలయ కమిటి సభ్యులు సాయికుమార్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితపై వ్యాఖ్యలు సరికాదు



నందిపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

నందిపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదుట సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఎమ్మెల్సీ కవితపై తీర్మాన్ మల్లన్నచేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయనపై కేసు నమోదు చేయాలని ఎస్ఐ శ్యాంరాజ్‌కు బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సాగర్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద హుస్సేన్, నాయకులు దారం సురేష్, తాటికాయల సుభాష్, పాషా ఉన్నారు.

నవీపేట : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని నవీపేట సొసైటీ చైర్మన్ అబ్బన్న అన్నారు. సోమవారం నవీపేటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, బినోల సొసైటీ చైర్మన్ హన్మాండ్లు, సూరి పాల్గొన్నారు.

ఎడపల్లి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఎడపల్లి మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్నపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీంధర్ గౌడ్, ఆకుల సురేష్, గడ్డం శ్రీనివాస్, హైమద్, కత్తుల శంకర్, మహబూబ్, అల్తాఫ్, సురేష్ గౌడ్, షేక్ బాబా, శ్రీనివాస్, ఇమ్రాన్ ఖాన్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.



సిమెంట్ నేలపై పడి పసి కందు మృతి



శిశువుతో తల్లిదండ్రులు

నందిపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఆలూరు మండలం దేగాం గ్రామానికి చెందిన బుడబుక్కల పోషాణి భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తోంది. కాగా ఆదివారం మధ్యాహ్నం నందిపేట మండల కేంద్రం లో భిక్షాటన చేసింది. రాత్రి కావడంతో నందిపేట కొత్త బస్టాండ్‌లో ఆమె ఐదు నెలల పసికందుతో పడుకుంది. తెల్లవారు జామున పోషాణి కాలకృత్యాలకు వెళ్లింది. పసికందు పొర్లుకుంటూ ప్లాట్‌ఫాం కిందకి పడింది. పోషాణి వచ్చి చూసే సరికి పసికందు తలకు బలమైన గాయం కావడంతో రక్తస్రావమై మృతి చెంది ఉన్నాడు. తల్లి వచ్చి చూసే సరికి పసికందు మరణించడంతో తల్లి రోదించడంతో చుట్టూ ఉన్న ప్రయాణికులు అక్కడికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. తల్లి పోషాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్యాంరాజ్ తెలిపారు.

జల్లాపల్లిలో విద్యుత్ కేబుల్ వైర్లు ధ్వంసం

కోటగిరి,జూలై14(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం ఉర్దూ మీడియం పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ కేబుల్ వైర్లను ధ్వంసం చేశారు. రెండవ శనివారం, ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల గదుల తాళాలు పగులగొట్టి సీలింగ్ ఫ్యాన్లు, బోరు కేబుల్స్, ట్యూబ్ లైట్లు ధ్వంసం చేశారు. సోమవారం పాఠశాలకు చేరుకున్న ప్రధానోపాధ్యాయులు సాయిలు పాఠశాల గదుల తాళాలు పగులగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. సీలింగ్ ఫ్యాన్లు చోరీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. గ్రామంలో పోకిరిలు తరుచు ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కోటగిరి,జూలై14(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోటగిరి మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపిన వివరాల ప్రకారం వల్లభాపూర్ గ్రామానికి చెందిన మేకల హన్మాండ్లు(30) అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం ఇంట్లో పురుగుల మందు సేవించాడు. హన్మాండ్లుకు అప్పులు తీర్చే దారి లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. మృతుడి భార్య గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జుక్కల్ : మండలంలోని మందబాద్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు గణేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు జుక్కల్ ఎస్సై నవీన్ చంద్ర పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుని భార్య గౌరీ బోధనలో చదువుకుంటున్న పిల్లల వద్దకు వెళ్లగా ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు. భార్య గౌరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చిల్లర్గిలో వ్యక్తి మృతి

పిట్లం జులై 14(ఆంధ్రజ్యోతి):మండలంలోని చిల్లర్గి గ్రామానికి చెందిన సాయిలు(36) మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు.పోలీసులు సోమవారం తెలిపిన వివరాలు 13 నాడు గ్రామంలో కోచ్చెరి మైశమ్మ పండగ ఉండడంతో సాయిలు కొడిని గుడి వద్దకు వెళ్ళి కొసుకొని తిరగి వస్తుండగ మధ్యలో పిడ్సు వచ్చి కింద పడి చనిపోవడం జరిగిందని, మృతుని బార్య సరోజ పిర్యాదు ఇవ్వగ కెసు నమోదు చెసి, మృతదెహన్ని పోస్టుమార్టం పంపడం జరిగిందన్నారు.మృతునికి ఇద్దరు పిల్లలు సంతానం కలరు.

మామిడిపల్లిలో శవం లభ్యం

ఆర్మూర్ టౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో నిజాంసాగర్ కెనల్ వద్ద గుర్తు తెలియని శవం (50) లభ్యమైనట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. మృతునికి తెలుపు రంగు టీషర్ట్, కాకికలర్ ప్యాంటు, తలకి తువ్వాల, ఒక మెల్లకన్ను కలదని ఆయన తెలిపారు. ఎవరికైన సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలపాలని అన్నారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ

వేల్పూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం వాడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజనాన్ని సోమవారం ఎంపీవో సాయిలు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం తీరు సంతృప్తిగా ఉందని ఎంపీవో సాయిలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాషిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నార

నిర్భయంగా ఇళ్లు నిర్మించుకోండి

● రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం

వర్ని, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఇల్లు లేని నిరుపేదలు నిర్భయంగా తమ స్వంత జాగాలో ఇల్లు నిర్మించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వర్ని మండల కేంద్రంలో వర్ని, పోతంగల్, కోటగిరి, రుద్రూరు, చందూర్, మోస్రా మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు లక్షలు బిల్లును విడతల వారీగా మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. గతంలో నియోజకవర్గంలో 11 వేల ఇళ్లను నిర్మించామని కొత్తగా 3,500 ఇళ్లు మంజూరు అయినా ఆశించిన స్థాయిలో నిర్మాణాలు జరగడం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, వైస్ చైర్మన్ గోపాల్ పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రుద్రూరు : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించే గురువులు ఉన్నతమైన చదువులు చదువుకున్న వారు ఉంటారని అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం(ఆర్) గ్రామ ఆదర్శ పాఠశాల, కళాశాలను సోమవారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో వంటగది పరిశీలించి అక్కడ చేసిన టిఫిన్ తిన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వసతి గృహ వార్డెన్‌కు సూచించారు. వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, పీసీసీ డెలిగేట్ కూనిపూర్ రాజిరెడ్డి, రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట అరుణ్ కుమార్, పత్తి లక్ష్మణ్, పత్తి రాము, అక్కపల్లి నాగేందర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

అసైన్డ్‌భూమిని పరిశీలించిన అధికారులు



దర్యాపూర్ శివారులో మొరం చదును చేసిన అసైన్డ్‌భూమిని పరిశీలించిన తహసీల్దార్

నవీపేట,జూలై14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దర్యాపూర్ శివారులోని 42ఏ సర్వే నెంబర్ గల అసైన్డ్ భూమిని తహసీల్దార్ వెంకట రమణ, ఇరిగేషన్ ఏఈ శ్రీధర్‌లు పరిశీలించారు. సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన "అసైన్డ్ భూమిలో మొరంతో చదును" అనే వార్తకు తహసీల్దార్ వెంకట రమణ, ఇరిగేషన్ ఏఈ శ్రీధర్‌లు స్పందించి సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. అసైన్డ్ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని, అసైన్డ్ భూమిలో నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని తహసీల్దార్ పేర్కొన్నారు. సంబంధిత స్థలం పక్కనే ఉన్న దర్యాపూర్ చెరువుకు సంబంధించిన ఉప కాలువను సైతం అధికారులు పరిశీలించారు. ఉపకాలువ సరిహద్దులను సర్వేయర్‌తో కొలిపించడం జరుగుతుందని తహసీల్దార్ వివరించారు.

బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మాక్లూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మామిడిపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదోతరగతిలో ప్రతిభ కనబర్చి బాసర ట్రిపుల్ ఐటీలో నూనె హర్షిత, పాల్దే రిషి యశస్విలు ఎంపికయ్యారు. సోమవారం విద్యార్థులకు మామిడిపల్లి గ్రామాభివృద్ధి కమిటీతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృం దం విద్యార్థులకు పూలమాలు వేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షు డు గంగోని సంతోష్, కోశాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బాబుతో పాటు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయకు ఎంపికైన విద్యార్థికి సన్మానం

కోటగిరి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం జవహర్ నవోదయకు ఎంపికైన గౌతంకృష్ణను ఎంఈవో శ్రీనివాస్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థి జవహర్ నవోదయకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యంతో కష్టపడి చదువుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చవచ్చన్నారు.

'కార్మికుల సమస్యలు పరిష్కరించండి'

కమ్మర్‌పల్లి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్మికుల, ఉద్యోగులు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి సత్తెక్క, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ మండల కార్యదర్శి బి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంవద్ద మండలంలోని గ్రామపంచాయితీ, పారిశుద్య కార్మికులు, ఉద్యోగులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడతు గ్రామ పంచాయితీ కార్మికులను, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, మూడు నెలలకోమారు కాకుండా ప్రతీ నెల జీతాలు చెల్లించాలని, ప్రతీ కార్మికుడికి నెలరి 26 వేల రూపాయలు వచ్చేవిదంగా జీతాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్ద చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కారాస్తున్నదని కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిని 12 గంటలుగా మారుస్తు "పెంచిన పనిగంటల నాలుగు కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కాగ్రెస్ ప్రభుత్వం అదే తీరును అవలంభిస్తున్నదని ఇప్పటికైన ఈ విషయంలో పునరాలోచించి విరవించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సంయుక్త కార్యదర్శి జి.కిషన్, పంచాయతీ కార్మికులు గంగారాం, మల్లయ్య, శిరీషా మండలంలోని వివిద గ్రామాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల అందజేత

రెంజల్,జూలై14(ఆంధ్రజ్యోతి): మండలంలోని దండిగుట్ట ప్రైమరీ పాఠశాలలో విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, విశ్రాంత ఎంపీడీవో గోపాల కృష్ణ దంపతులు సోమవారం పాఠశాల విద్యార్థులకు ఎంపీడీవో కమలాకర్ చేతుల మీదుగా స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి రిటైర్డ్‌మెంట్ కావడంతో పాఠశాల విద్యార్థులకు సుమారు 50బ్యాగులను అందజేయడం జరిగిందని వారన్నారు. అనంతరం ఎంపీడీవో కమలాకర్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విదులు నిర్వహించి పాఠశాలలోని విద్యార్థులకు బ్యాగులను అందించిన శోభారాణి, గోపాల కృష్ణ దంపతుల కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాణిక్‌చంద్, ఏపీఎం రమణ, పంచాయతీ కార్యదర్శి షిబా షబ్నామ్, ఉపాధ్యాయులు నాగమణి, మాజీ ఉప సర్పంచ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

● సీఐ వెంకట నారాయణ

బోధన్‌రూరల్,జూలై14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ర్యాంకులు సాధించాలని బోధన్ సీఐ వెంకట నారాయణ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్, యాంటీ ర్యాగింగ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలన్నారు. క్రీడాలు శరీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చిరంజీవి, గంగాప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సవరణను వ్యతిరేకిస్తూ సభ

● ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీ

బోధన్‌రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి): ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు సవరణను వ్యతిరేకిస్తూ బుధవారం బోధన్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వస్తున్నారని ఎంఐఎం బోధన్ పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీ అన్నారు. సోమవారం బోధన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు సవరణను వ్యతిరేకిస్తూ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని కరపత్రాలను ఆవిష్కరించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ బహిరంగ సభకు మైనారిటీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవవంతం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు మీర్ ఇలియాస్ అలీ, మౌలానా ముఫ్తీ అతిక్ హైమద్, అబ్దుల్ బాకీ, మహ్మద్ అబ్దుల్ ఫారూఖీ, హాజీ, ఖదీర్, ఎన్ఆర్ఐ సమీ, ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

డిచ్‌పల్లి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): రోడ్డుప్రమాదలో ఒకరు మృతిచెందారు. డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఘన్‌పూర్‌కి చెందిన ఒడ్డెపల్లి రంజిత్ (30) ఆదివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి అర్ధరాత్రి 12గంటల సమయంలో ఇంటికి వస్తున్నప్పుడు తాను నడుపుతున్న బైకు అదుపు తప్పి మురుగు కాల్వలో పడిపోవడంతో రంజిత్ తలకు , ఎడమ కన్నుకు గాయలయ్యాయని ఎస్సై షరీఫ్ తెలిపారు. స్థానికులు క్షతగాత్రుని తండ్రి రాజలింగం క్షతగాత్రుడిని 108 లో జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా సోమవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. గల్ఫ్ నుంచి వచ్చిన రంజిత్ వివాహం చేసుకుంటానని రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయం నెలకొంది.

ఓటరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలి



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి

రుద్రూరు,జూలై14(ఆంధ్రజ్యోతి): ఓటర్ నమోదు పకడ్బందీగా నిర్వహించాలని బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి బీఎల్‌వోలకు సూచించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం బీఎల్‌వోలతో నిర్వహించిన సమావేశానికి బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ నమోదు పకడ్బందిగా నిర్వహించాలన్నారు. ఓటర్ నమోదు తొలగింపు, ఫారంలు 6,7,8పై ట్రైనర్లు అవగాహన కల్పించారు. ఓటర్ వివరాలను సరి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్ నాయక్, బూత్ స్థాయి అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి'

మాక్లూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో చిత్తశుద్ధి కొరవడిందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మాక్లూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన ఏ హామీ నిలబెట్టుకోలేదని ఆయన అన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, వడ్లకు ఐదువందల బోనస్ లాంటివి సక్రమంగా ఇవ్వలేదని ఆయన వాపోయారు. అంతేకాకుండా కరెంట్ సరఫరాలో అంతరాయం, ఎరువల సరఫరాలో నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పి బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్‌కుమార్, రమణరావు, కోక షైమద్, అంజయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్

ఆర్మూర్ టౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని 27, 30 వార్డులలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమీషనర్ రాజు పరిశీలించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, వ్యర్థ పదార్థాలను డ్రైనేజీలలో పడివేయవద్దని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడవద్దని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, ఇంచార్జి సానిటరి ఇన్‌స్పెక్టర్ సురేష్, వార్డు ఆఫీసర్ నీలిమ, సానిటరి జవాన్లు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మోర్తాడ్‌లోమోర్తాడ్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, డీసీసీబీ డైరెక్టర్ భూమన్న, మాజీ ఎంపీపీ గంగాధర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ మహిపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొప్పాల అశోక్, నరేష్, నాగభూషణం, విక్రం గౌడ్, గంగాధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్ : ఆలూర్ మండలం కల్లడి గ్రామంలో ఆరుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బీజేపీ సీనియర్ నాయకుడు గంగోల్ల ప్రళయ్‌తేజ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రళయ్‌తేజ్ మాట్లాడుతూ కల్లడి గ్రామంలో ప్రజలు ఎవరైనా అనారోగ్య రీత్య ఆసుపత్రిలో చికిత్స ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ ద్వారా ఇప్పిస్తానని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారు అనారోగ్యంతో ఉంటే ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎల్ఓసీ ఇప్పించి వైద్య సేవలు అందేలా చూస్తాన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్, అరుణ్, అశోక్, నరేందర్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ : మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామంలో సోమవారం లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహయనిధి ద్వారా పేదలు అనారోగ్యానికి గురై ఆసుత్రిలో చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం వరం లాంటిదన్నారు. గ్రామానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్, జి. నర్సారెడ్డి, చక్రపాణి, ముత్యం, ఆదిచిన్న ముత్యం ,బోజన్న, మండల బోజన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలపై ఎమ్మెల్యే సమీక్ష



అల్పాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వర్ని, జూలై 14 (ఆంధ్రజ్యోతి): వర్ని మండలంలో సోమవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి విద్యాప్రమాణాలపై సమీక్ష నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. కోటయ్య క్యాంపు గ్రామంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు పెడుతున్నారా అంటూ అడిగి తెలుసుకున్నారు. వంట గది, సరుకులు, కూరగాయల నిల్వలను పరిశీలించారు. కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండిన అల్పాహారాన్ని, నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యా ప్రమాణాలు, వసతులపై ఎంఈవో సాయిలును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, వైస్ చైర్మన్ గోపాల్, విండో చైర్మన్ సాయిబాబా నాయకులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయించండి

ఆర్మూర్ రూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మగ్గిడిలో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మగ్గిడి లిఫ్ట చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ సుమన్, కమిటీ సభ్యులు అశోక్, భూమారెడ్డిలు వినయ్‌రెడ్డిని కలిసి గ్రామంలోని వెంకటేశ్వర్ మందిరం నుంచి ఎత్తిపోతల పథకం భవనం వరకు రోడ్డు చెడిపోయిందని భారీ వాహనాలు తిరుగుతుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు.

'ఇళ్ల స్థలాలను ఇప్పించండి'

వేల్పూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలమైన తమకు ఇండ్ల నిర్మాణాల కోసం గతంలో ఇచ్చిన స్థలాలను తమకు ఇప్పించాలని మండలంలోని అక్లూర్ గ్రామానికి చెందిన పలువురు బాధితులు సోమవారం తహసీల్దార్‌తో మొర పెట్టుకున్నారు. 1994 లో అప్పటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాల కోసం జైడి నర్సయ్యకు చెందిన స్థలాన్ని కొనుగోలు చేసిందని అందుకు ప్రభుత్వం డబ్బులు కూడా అందజేశారన్నారు. అర్హులైన తమకు ఇండ్ల నిర్మాణాల కోసం ఆ స్థలాన్ని కేటాయించి పట్టాలు కూడా తమకు ఇచ్చారన్నారు. అందులో కొందరు మాత్రమే ఇండ్లు నిర్మించుకోగా ఆర్థిక స్తోమత లేకపోవడంతో తాము ఇండ్లు నిర్మించుకోలేదని వారన్నారు. ఇప్పటికైన తమకు ఆ స్థలాన్ని కేటాయించి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకునేలా సహకరించాలని కోరారు.

జ్ఞాన కేంద్రాలకు సెస్సు గ్రహణం

- గ్రంథాలయ సెస్సు చెల్లింపుల్లో జాప్యం
- బాన్సువాడ మండలంలో 25 గ్రామ పంచాయతీలు
- బాన్సువాడ శాఖలో 25 వేల 871 పుస్తకాలు
- గ్రంథాలయ నిర్వహణపై ప్రతికూల ప్రభావం

బాన్సువాడ టౌన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయం అనేది నేర్చుకోవడానికి ఇష్టపడే వ్యక్తులకు ఉపయోగపడే చక్కనైన ప్లాట్‌ఫాం. ఇది జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఎంతగానో దోహదపడుతుంది. ఏకాగ్రత స్థాయిలను పెంచడంలో సహాయపడుతుంది. ఇది నిశ్శబ్ద ప్రదే శం కావడంతో విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు చదువుపై సమర్థవంతంగా దృష్టి సారించవచ్చు. అంతేకాకుండా మన ఆలోచనలను సైతం విస్తృతం చేస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే గ్రధాలయాలు జ్ఞాన కేంద్రాలుగా నిలుస్తున్నాయి. అందరికీ ఉపయోగపడే గ్రంధాలయా లు నేడు నిధులు లేక వాటి నిర్వహణపై ప్రతికూల ప్రభావం పడుతోం ది. ఫలితంగా పుస్తకాలు అందుబాటులో లేకుండాపోతున్నాయి. ప్రస్తుతం జిల్లా చైర్మెన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి తనకున్న పలుకుబడితో దాతల సహకారంతో గ్రంథాలయాలకు పుస్తకాలను , ఇంటర్నెట్ సౌకర్యాన్ని సమకూరుస్తున్నారు.

బాన్సువాడ శాఖ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు..

బాన్సువాడ గ్రంథాలయంలో అన్ని భాషలు కలిపి 25 వేల 871 పుస్తకాలున్నాయి.

తెలుగు	-	17,033
హిందీ	-	1236
ఉర్దూ	-	1448
మరాఠీ	-	02
ఇంగ్లీష్	-	3082

వీటితో పాటు ఇతరత్రా, పోటీ పరీక్షల పుస్తకాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. దాతలు కూడా 30 వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలను గ్రంథాలయానికి అందించారు.

సెస్సు చెల్లింపులో జాప్యం..

గ్రంధాలయాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సెస్సుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో గ్రంథాలయాల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోంది. వాస్తవానికి గ్రంథాలయ సెస్సు అనేది స్థానిక సంస్థ ల అంటే మున్సిపాలిటీ , పంచాయతీలు ద్వారా వసూలు చేయబడి గ్రం థాలయ అభివృద్ధికి కేటాయించబడుతుంది. అయితే కొన్ని సందర్భాల్లో ఈ నిధులు జీపీలు ఇతర అవసరాలకు మళ్లించడం ద్వారా సెస్సు బకా యి పడుతోంది.

మినీ స్టేడియంలో కొనసాగుతున్న బాన్సువాడ శాఖా గ్రంథాలయం





గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు

జాప్యం వల్ల కలిగే పర్యావసనాలు

● **పుస్తకాల కొనుగోలు నిలిచిపోతోంది:** గ్రంథాలయాలకు ప్రధాన ఆదాయ వనరు ఈ సెస్సు. ఇది సకాలంలో అందకపోతే కొత్త పుస్తకాలు, పత్రికలు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉంచలేరు.

● **నిర్వహణ, ఖర్చుల భారం:** సకాలంలో సెస్సులు రాకపోతే గ్రంథాలయాల నిర్వహణ, ఉద్యోగుల జీతాలు, విద్యుత్ బిల్లులు, రోజూవారీ ఖర్చులపై ప్రభావం చూపుతోంది. అంతేకాకుండా మరుగుదొడ్ల నిర్వహణ, ఫర్నిచర్ మరమ్మతులు, శుభ్రత వంటి కనీస సౌకర్యాలు కల్పించలేకపోతారు. ఫలితంగా విద్యార్థులు, నిరుద్యోగులు, పరిశోధకులు విలువైన వనరులను కోల్పోతారు.

గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య

బాన్సువాడ గ్రంథాలయంలో మొత్తం 2633 మంది సభ్యత్వం తీసుకున్న వారున్నారు. ప్రతీ రోజు 90 నుంచి 100 మంది పాఠకులు , అభ్యర్థులు ఇక్కడి వచ్చి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం పోటీపరీక్షల అభ్యర్థులతో బాన్సువాడ గ్రంథాలయం కిక్కిరిసిపోతోంది. గతంలో ఉన్న భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో అప్పటి స్పీకర్ , ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని ప్రొ.జయశంకర్ మినీ స్టేడియంలో రీడింగ్ సెక్షన్‌ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పాఠకులకు ప్రత్యేకంగా 110 ఎస్ టైప్ కుర్చీలు అందుబాటులో ఉంచారు.

బాన్సువాడ మండలంలో 25 పంచాయతీలు

బాన్సువాడ మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలు , ఒక మున్సిపాలిటీ ఉన్నాయి. మున్సిపాలిటీ నుంచి మాత్రం సెస్సు చెల్లింపులు జరుగుతున్నాయి కానీ, 25 గ్రామ పంచాయతీల నుంచి దాదాపు 15 లక్షల వరకు సెస్సు బకాయి ఉంది. దీంతో గ్రంథాలయ నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని, ఆయా గ్రామ పంచాతీల నుంచి సెస్సులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పాఠకులు , మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

పులిపిరికి అరుదైన చికిత్స

- ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు



పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ జిల్లా, జూలై 15: పులిపిర్లకు వడియార మల్లికార్జున అరుదైన చికిత్స నందిస్తున్నారు. ఆకు పసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు.నిజామాబాద్ జిల్లా, హోటల్ హరిత ఇందూర్, పంచవటి మెగా మార్ట్ పైన, రైల్వే స్టేషన్ ఎదురుగా నిజామాబాద్ నందు ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం పలువురికి పులిపిర్లు తొలగించారు. సాధారణంగా మనిషిలో 7 రకాలుగా ఈ పులిపిర్లు కనిపిస్తాయన్నారు. ఏ రకమైన పులిపిరినైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం అదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. మంగళ, బుధ వారం రెండు రోజుల్లో మాత్రమే వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9849628485 నెంబర్లులోని సంప్రదించాలన్నారు.

రేపటి స్నాతకోత్సవం విజయవంతం చేయాలి

- వైస్ చాన్స్‌లర్ యాదగిరి రావు



టీయూలో మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ ప్రొ.యాదగిరి రావు

డిచ్‌పల్లి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్సిటీలో ఈ నెల 16న ఉదయం 11గంటలకు జరగనున్న 2వ స్నాతకోత్సవం ప్రతీ ఒక్కరు విజయవంతం చేయాలని వైస్ చాన్సలర్ ప్రొ.యాదగిరిరావు, తెలిపారు. సోమవారం కామార్స్ సెమినార్ హాల్‌లో వీసీ యాదగిరి రావు రిజిస్ట్రార్ యాదగిరి, కంట్రోలర్ సంపత్ కుమార్, విలేకర్లతో మాట్లాడారు. ఈ సమావేశంలో వీసీ మాట్లాడుతూ 2006 ఏడాదిలో 6 విభాగాలతో ప్రారంభమైన వర్సిటీ నేడు 24 విభాగాలలో 31 కోర్సులకు విస్తారించిందన్నారు. తెలంగాణ యూనివర్సిటీ కి భిక్కనూర్ పీజీ సెంటర్, సారంగపూర్ బీఈడీ కళాశాలతో పాటు జిల్లా వ్యాప్తంగా 109 అనుబంధ కళాశాలలు ఉన్నాయని అన్నారు. ఈ స్నాతకోత్సవానికి ఐఐసీటీ మాజీ డైరెక్టర్ శ్రీవారి చంద్రశేఖర్, ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. విలేకర్ల సమావేశంలో రిసెప్షన్ కమిటీ, డయస్ కమిటీ, సిట్టింగ్ ఏర్పాటు కమిటీ సెనైట్ కమిటీ, ప్రింటింగ్ కమిటీ, ఆస్పటిలటీ , ఎంట్రీ అండ్ రెగ్యులరైజేషన్ కమిటీ, నిర్వహన కమిటీ , క్యాంపస్ రిజర్వేషన్ కమిటీ, కన్వీనర్‌లు ఘంట చంద్రశే ఖర్, ప్రొ.కనకయ్య, ప్రొ.అపర్ణ, ప్రొ.ఆరతి, ప్రొ.రాంబాబు, ప్రొ.ఆంజనేయులు, ప్రొ.రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రవీణ్ మామిడాల, ప్రొ.నాగరాజు, పీఆర్వో డా.పున్నయ్య పాల్గొన్నారు.

ఫటా..ఫట్...

మహిళలను లక్షాధికారులుగా చేయడమే లక్ష్యం

● సత్యనారాయణ, ఐకేపీ ఏపీఎం, జుక్కల్



ఆంధ్రజ్యోతి: జుక్కల్ మండలంలో డ్వాక్రా గ్రూపు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారా?

ఐకేపీ ఏపీఎం: జుక్కల్ మండలం డ్వాక్రా గ్రూపు మహిళలకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. బ్యాంకు నుంచి తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తున్నాం. రుణాలు పొందిన మహిళలు వివిధ వ్యాపార వృత్తి చేసుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి: జుక్కల్ మండలంలో గ్రూపు మహిళలకు శ్రీనిధి రుణాలు ఇచ్చారా?

ఐకేపీ ఏపీఎం: మండలంలో ఉన్న డ్వాక్రా సంఘాలకు రెగ్యులర్ గా రుణాలు బ్యాంకులో కట్టిన వారిని గుర్తించి అట్టి సంఘాలను బ్యాం కు మేనేజర్‌తో మాట్లాడి శ్రీనిధి రుణాలు ఇప్పించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: డ్వాక్రా సంఘ సభ్యులకు కుట్టు మిషన్ ద్వారా ఉచితంగా శిక్షణ ఇస్తున్నారా?

ఐకేపీ ఏపీఎం : డ్వాక్రా సంఘ సభ్యులను 30 సంవత్సరాల వారిని గుర్తించి వారికి జుక్కల్ మండల కేంద్రంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించడం జరిగింది. శిక్షణ తీసుకున్న మహిళలు టైలర్ షాపులు పెట్టి బట్టలు కుట్టుకుని ఉపాధి అవకాశాలు పొందారు.

ఆంధ్రజ్యోతి: డ్వాక్రా సంఘాల సభ్యులకు చైతన్యం చేయడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారా?

ఐకేపీ ఏపీఎం : డ్వాక్రా సంఘాల సభ్యులకు సమాజంలో అన్ని రంగాల్లో రాణించడానికి వ్యాపారం పాడి పశువులు కొనుగోలు, బ్యాంకు నుంచి లావాదేవీలు జరపడానికి అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరిగింది.

● (జుక్కల్, ఆంధ్రజ్యోతి)

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు

- రంగులు కలిపిన భోజన విక్రయాలు
- గాలికి వదిలేసిన నాణ్యత
- అధికారుల పనితీరు అంతంత మాత్రమే
- తినొద్దని హెచ్చరిస్తున్న నిపుణులు

బోధన్‌రూరల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌తో పాటు జిల్లాలో ఫాస్ట్‌ఫుడ్, బిర్యానీ సెంటర్లు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. రంగులు కలిపిన భోజన విక్రయాలతో ప్రజలు ఇష్టంగా తిన్న తర్వాత అనారోగ్యాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆధునిక సమాజంలో పట్టణాలతో పాటు పల్లెల్లోనూ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బిర్యానీ పాయింట్లు ఏర్పాటు అవుతున్నాయి. ఉరుకులు, పరుగుల జీవితంతో భార్యభర్తలు ఉద్యోగాలకు వెళ్లడంతో నేడు ఇంట్లో తిను బండరాలు తయారు చేసుకోలేక ఫాస్ట్‌ఫుడ్, పాశ్చాత్య ఆహార అలవాట్లకు అలవాటు పడుతున్నారు. వీటి వెనుక ఉన్న అనారోగ్య సమస్యలను గుర్తించలేకపోతున్నారు. రోగ నిరోధక శక్తి తగ్గడానికి అధిక బరువు పెరగడానికి పెద్ద వయసు వారిలో పొట్ట పెరగడానికి ఫాస్ట్‌ఫుడ్, ఇన్‌స్టెంట్ ఆహారమే కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. బోధన్ డివిజన్‌తో పాటు అన్ని మండలాల్లో జిల్లా వ్యాప్తంగా బిర్యానీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కుళ్లిన మాంసం, కాలం చెల్లిన రంగురంగులుగా కనిపించే సామగ్రితో ఫాస్ట్‌ఫుడ్, బిర్యానీలు తయారు చేసి తక్కువ ధరకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో కొందరు నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారు. సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టడంలో అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. బోధన్ పట్టణంతో పాటు డివిజన్‌లోని అన్ని మండల కేంద్రాలతో పాటు మారుమూల గ్రామాలలో సైతం ఫాస్ట్‌ఫుడ్, బిర్యానీ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయి. మధ్యాహ్నం రెండు దాటితే చాలు షాపుల్లో ప్రజలు దర్శనమిస్తున్నారు.



ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహణ దృశ్యం

● కనిపించని నాణ్యత

సీజనల్‌లోని మండలాలతో పాటు గ్రామాల్లో, ప్రధాన రహదారుల్లో, ప్రధాన కూడళ్లలలో పుట్టగొడుగుల్లా పాస్ట్‌ఫుడ్, బిర్యానీ సెంటర్ల నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

● రంగులు వేసిన ఆహారంతో ప్రమాదమే

శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్న నేటి కాలంలో ప్రజల ఆహార అలవాట్లలలో మార్పు వచ్చిందని చెప్పుకోవచ్చు. ఉద్యోగాలలో బిజీబిజీగా ఉండే ప్రజలు రంగులు వేసిన ఆహారం పాస్ట్‌ఫుడ్ వైపు మొగ్గు చూపుతున్నారు. రంగులు వేసిన ఆహారంతో అనారోగ్యం పొంచి ఉందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఫాస్ట్‌ఫుడ్ ఆరోగ్యానికి హానికరం

డాక్టర్ రాహుల్, బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు



పాస్ట్‌ఫుడ్ రంగులు వేసిన ఆహారం ఆరోగ్యానికి హానికరం. ప్రధానంగా యువత ఫాస్ట్‌ఫుడ్ వైపు మొగ్గు చూపుతున్నారు. దీని వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలను గుర్తించలేకపోతున్నారు. ఈ విషయం తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ చూపి ఫాస్ట్‌ఫుడ్ బయట ఆహారానికి దూరంగా ఉండేలా చూడడం మంచింది.

గల్లీకో మద్యం దుకాణం

- ఎల్లారెడ్డిలో 60కిపైగా బెల్టు షాప్‌లు
- వైన్స్‌ల పేరుతో స్కానర్ల ఏర్పాటు
- విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్, పోలీసు అధికారులు

ఎల్లారెడ్డి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాలలో బెల్టు షాపులలో దందా జోరుగా సాగుతోంది. సుమారు 60కిపైగా దుకాణాలు 24 గంటలు నడుస్తున్నాయి. రాత్రి పగలానే తేడా లేకుండా ఎప్పుడైనా మందు రెడీ అనే స్థాయిలో వ్యాపారం జరుగుతోంది. దీంతో కూలీ నాలి చేసుకునే పేద మధ్య తరగతి బతుకులు కూలిపోతున్నా యి. రోజంతా చెమటోడ్చి సంపాదించింది అంతా బెల్టు షాపుల్లో కరిగిపోతుంది. మద్యం షాపులు, బార్ షాపుల యజమానులే స్వయంగా బ్రాంచ్‌లు ఏర్పాటు చేసి మరీ దందా కొనసాగిస్తున్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికీ మామూళ్ల మత్తులో పడి పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

● 24 గంటలు అందుబాటులో మందు..

ఎల్లారెడ్డిలో ఉన్న మద్యం షాపుల కనుసన్నాలలోనే ఇక్కడి బెల్టు షాపుల దందా కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అమ్మకాలు పెం చుకునేందుకు వారే ఇక్కడ బ్రాంచ్ ఏర్పాటు చేసి మరీ బెల్టు దందాను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో షాపు యజమాని ఇక్కడ పది బెల్టు షాపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇక్కడి బెల్టు షాపుల్లో కొంత మం పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ బెల్టు షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఇక్కడి ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక లా అండ్ ఆర్డర్ పోలీసులలో కొంతమంది కానిస్టేబుళ్లు ఇక్కడి బెల్టు షాపుల నుంచి నెల వారి మామూలు తీసుకుంటూ వారికి సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆబ్కారీ అధికారులు, స్థానిక పోలీసులు బెల్టు దందాను కట్టడి చేయాలని స్థానిక ప్రజలు ముఖ్యంగా మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు.

● బెల్టు షాపుల్లో సైతం వైన్స్ పేరుతో ఉన్న స్కానర్లు

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కొన్ని బెల్టు షాపుల్లో స్థానికంగా ఉన్న వైన్స్‌ల పేరుతో స్కానర్లు సైతం ఏర్పాటు చేశారు. మందుబాబులు మద్యం కొరకు బెల్టు షాపులకు వెళితే వైన్స్ పేరుతో ఉన్న స్కానర్లు ఏర్పాటు చేసి మరి నేరుగా వైన్స్ యజమాని ఖాతాలో జమ అయ్యేవిధంగా దందా కొనసాగిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు నిర్వహించడమే కాకుండా దర్జాగా వైన్స్‌ల పేరుతో ఉన్న స్కానర్లు పెట్టి అమాయకులను ఆగం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జుక్కల్ మండలంలో యూరియాకు డిమాండ్

జుక్కల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటలకు యూరియా ఎరువులు అవసరం ఉండడంతో జుక్కల్ మండలంలో యూరియా ఎరువులకు డిమాండ్ పెరిగింది. సోమవారం జుక్కల్ మండలం సొసైటీకి ఒక లారీ యూరియా రూల్ రావడంతో రైతులు వారి వారి పాస్‌బుక్ జిరాక్స్ సమర్పించి రైతుకు సొసైటీ అధికారులు రెండు యూరియా బస్తాలు ఇవ్వడం జరిగిందని సొసైటీ కార్యదర్శి బాబురావు తెలిపారు. బయట మార్కెట్లో యూరియా బస్తాలకు అధిక డిమాండ్లతో ప్రభుత్వం ధర తక్కువ ఉండడంతో రైతులు సొసైటీ ద్వారా యూరియా బస్తాలు కొనుగోలు చేసినారు రైతుల డిమాండ్‌ను స్పందించి అధికారులు యూరియా, ఎరువులను తెప్పించాలని రైతులు కోరారు.



క్యూ పద్ధతిలో నిల్చోని యూరియా బస్తాలు తీసుకుంటున్న రైతులు

భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ

మద్నూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన మొహరం వేడుకలు గ్రామాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలో అలీ అజ్గర్ పీర్ల ఊరేగింపు సోమవారం ఉత్సాహంగా జరిగింది. గత ఐదు రోజుల క్రితం ప్రతిష్ఠించిన పీర్లను ప్రతీరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ముజువర్లు ప్రత్యేక పూజలు చేస్తూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఊ రేగింపు సమయంలో భక్తులు ఊదు, బెల్లం, దట్టీలు సమర్పించుకుంటూ మొక్కులు చెల్లించుకుంటుండటంతో మండల కేంద్రం సందడి నెలకొంది. గత ఐదు రోజులుగా పీరీలు కొలువు దీరిన పీరీల వద్ద భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన యువ నాయకులు బండివార్ హన్మాండ్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్‌లో పీర్ల ఊరేగింపు

గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ

- ● స్టేజీ వద్ద భారీకేడ్ల ఏర్పాటు
- ● పలువురికి మాత్రమే పాసులు
- ● వీఐపీలకు ప్రత్యేకమైన కుర్చీలు ఏర్పాటు

డిచ్‌పల్లి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరిల ఆధ్వర్యంలో ఈ నెల 16న టీయూ కాన్వకేషన్ జరగనుండటంతో అందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే సభ స్థలి అతిధులు కుర్చుండే గ్యాలరీలను ఏసీపీ రాజవెంకటరెడ్డి, సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు పరిశీలించారు. కాన్వకేషన్ సందర్భంగా గ్యాలరీలలో కూర్చుండే వారి సంఖ్య, గోల్డ్ మెడల్స్ పీహెచ్‌డీ పట్టాల అందజేత విషయాలపై వీసీ, రిజిస్ట్రార్ లు ఏసీపీకి వివరించారు. 11గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమం 2గంటల పాటు మాత్రమే జరగనుండటంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చే స్తున్నారు. బంగారు పతకాలు, పీహెచ్‌డీ పట్టాలు అందుకునే వివరాలు, సంబంధిత అధికారులు డిపార్టుమెంట్‌ల వారీగా హెడ్‌లకు అందజేసి ముందస్తుగా రెడీగా ఉండేల సిద్ధం చేయిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం పేరు తో ఉన్న తెలంగాణ వర్సిటీలో స్నాతకోత్సవం ఇతర వర్సిటీలకు దీటుగా నిర్వహించాలనే తపనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వర్సిటీ పరిపాలన భవనం వెళ్లే దారిలో రహదారి పక్కన ఐ లవ్ యూ టీయూ అనే భారీ అక్షరాలతో ఏర్పాటు చేయించారు. చూడముచ్చటగా కనబడుతుంది.





వర్సిటీ లో గవర్నర్ పర్యటన సందర్భంగా స్టేజీ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఏసీపీ



● టీయూలో సమస్యలు

పరిష్కరించేందుకు చొరవ చూపాలని గవర్నర్‌కు వినతి

రెండు దశాబ్దాల క్రితం ఏర్పాడిన తెలంగాణ వర్సిటీలో నెలకొన్న అపశ్రుత సమస్యలు పరిష్కరించేల వర్సిటీ చాన్స్‌లర్, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పరిష్కరించేలా చొరవ చూపాలని విద్యార్థి నాయకులు, విద్యార్థులు, ప్రొఫెసర్‌లు కోరుతున్నారు. విద్యార్థులకు ఉపయోగపడే స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, ఉపాధి హామీ కోర్సులు, ఇంజనీరింగ్ కళాశాల, ప్రత్యేకంగా క్రీడలకు సంబంధించిన కోర్సులు మంజూరు చేసేలా గవర్నర్ చొరవ చూపాలని కోరుతున్నారు. అంతేగాకుండా 2వ సారి కాన్వకేషన్ జరుపుకుంటున్న వర్సిటీలో ఆడిటోరియం లేకపోవడం, గ్రౌండ్ ఆడిటోరియం మారిపోయింది. 500మంది విద్యార్థినులు ఉన్న బాలికలకు ఒకే ఒక్క హాస్టల్ ఉండటం ఇరుగా మారీ ఏన్నో ఏళ్లుగా సమస్య ఎదుర్కొంటున్నారు. నూతన హస్టల్ నిర్మాణానికి కృషి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

● గవర్నర్ సమావేశానికి

విద్యార్థులకు ఆహ్వానం లేకపోతే ఎలా?

విద్యార్థుల కోసం జరుగుతున్న కాన్వకేషన్ కార్యక్రమానికి వర్సిటీ విద్యార్థులకు ఆహ్వానం లేకపోవడం ఎంత వరకు సమంజసమని విలేకర్లతో విద్యార్థులు వాపోయారు ఈ విషయంలో గవర్నర్ చొరవ తీసుకొని డిపార్టుమెంట్‌ల వారీగా పలువురు విద్యార్థులను తమ వర్సిటీ సమస్యలు చెప్పుకునేందుకు అనుమతి ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి



వాహనాలు తనిఖీ చేపడుతున్న పోలీసులు

బాన్సువాడ రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి): రోడ్లపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బాన్సువాడ ఏఎస్సై సీతారామమ్మ అన్నారు. సోమవారం బీర్కూర్ మండలంలోని బుడ్మి చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు వాహనానికి సంబంధించిన ధృవపత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల తనిఖీ సమయంలో పోలీసులకు వాహనదారులు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రవీణ్, విజయ, ప్రవీణ, రంజిత, వినీల, తదితరులు పాల్గొన్నారు.

డీఏఓను కలిసిన టీఎన్‌జీవోస్

కామారెడ్డిటౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డిని టీఎన్‌జీవోస్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశామని తెలిపారు.అదేవిధంగా గతంలో ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్తున్న తిరుమల ప్రసాద్‌ను సైతం సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు,కేంద్ర సంఘం కార్యవర్గసభ్యులు శివకుమార్, జిల్లా సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సదాశివనగర్, జూలై 14(ఆంధ్రజ్యోతి): మానసిక రోగులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మానసిక వైద్యుడు డాక్టర్ రమణ తెలిపారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం మానసిక వ్యాధిగ్రస్తులకు వైద్యశిబిరం నిర్వహించారు. ఫిట్స్, నిద్రలేమి, ఆల్కాహాల్ సంబంధిత వ్యాధిగ్రస్తులకు వైద్య పరిక్షలు నిర్వమించా మందులు పంపిణీ చేశారు. అవసరం మేరకు కౌన్సిలింగ్ నిర్వహించి ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిస కావోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవో దివ్య, సీహెచ్‌వో నాగరాజు, ఎస్‌డబ్ల్యూ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన నాయకులు



మంత్రి సీతక్కను సన్మానిస్తున్న నాయకులు

బాన్సువాడ రూరల్, జూలై 14(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీవణి దేవేందర్‌రెడ్డి దంపతులు సోమవారం ప్రజాభవన్‌లో పంచాయతీరాజ్ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మన్నె విఠల్, నాయకుల ఉషైమద్, మహబూబ్, చిన్ను, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూలై 14(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో నిర్ణ యం తీసుకోవడం పట్ల భిక్కనూరు మండలకేంద్రంలోని సినిమా టాకీసు చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీసీ సెల్ మండల అధ్యక్షుడు తిరుమల్‌స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేన్లను అమలు చేయడానికి పంచాయతీరాజ్ చట్టం 2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ చేయాలని కే బినెట్ ఆమోదించడం సంతోషకర విషయమన్నారు. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లు కల్పించడం పట్ల సీఎం, ప్రభుత్వ సలహాదారుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ స్వామి, నాయకులు లింబాద్రి, నర్సింలుయాదవ్, గజ్జె సురేష్, సాజిద్, ఆంజనేయులు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి టీజీవీపీ కృషి'

భిక్కనూరు, జూలై 14(ఆంధ్రజ్యోతి): టీజీవీపీ భిక్కనూరు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ సోమవారం తెలిపారు. నూతన అధ్యక్షుడిగా దేవుని భరత్‌రాజ్, ఉపాధ్యక్షులుగా రాయలపురం కార్తీక్, కమిటీ సభ్యులుగా రంజిత్, మనోజ్, కైఫ్, బన్నీ, చరణ్, నరేష్, సందీప్, కార్తీక్, భానుచందర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యా సమస్యల పరిష్కారానికి టీజీవీపీ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ఎంబి సమీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

'నకిలీ లేబర్ కార్డులు తొలగించండి'

ఎల్లారెడ్డి రూరల్ , జూలై 14(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల భవన నిర్మాణరంగ కార్మిక సంఘం నాయకులు సోమవారం బాన్సువాడలోని బీఎస్‌ఆర్‌కెఎస్ కార్యాలయానికి వెళ్లి నకిలీ లేబర్‌కార్డులు తొలగించాలని కోరుతూ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేసినట్లు బీఎస్‌ఆర్‌కెఎస్ ఎల్లారెడ్డి మండల కమిటీ అధ్యక్షుడు సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ లేబర్ కమీషనర్ పరిధిలో అనేక లేబర్‌కార్డులు చలామణీలో ఉన్నాయని, కార్మికులు కానివారు లేబర్‌కార్డు తీసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నకిలీ కార్మికులను గుర్తించి వారి కార్డులను రద్దు చేయాలన్నారు. అసలైనా కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, లోహిత్, రాజు, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కారం

జుక్కల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ మారుతి తెలిపారు. జుక్కల్ మండల ప్రజలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జుక్కల్ నుంచి ఫిర్యాదులు అందితే వాటిని గుర్తించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

జుక్కల్‌లో క్రైంరేట్ తగ్గేనా ?

● కొత్త సీఐకి సవాళ్లెన్నో!



దారుణ హత్యకు గురైన మహిళ (ఫైల్‌ఫొటో)

జుక్కల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ గ్రామాల్లో నేరాలు అధికమవతున్నాయి. ఇటీవల కర్ణాటక నుంచి ఒక మూటా వచ్చి పశువులను దొంగలించిన సంఘటన జరిగింది. అదేవిధంగా సుమారు నెలరోజుల క్రితం జుక్కల్ మండలం హంగర్గా గ్రామంలో భూమి తగాదాలతో ఒక మహిళను సమీప బంధువులు పట్టపగలు పొలం వద్ద దారుణ హత్యచేశారు. అదేవిధంగా ఒక గ్రామంలో ఒక యువతి మిస్సింగ్ అయింది. జుక్కల్ మండలంలో శాంతిభద్రతలు అదుపులో లేనందున ఒక మహిళ పట్టా పగలు దారుణ హత్యకు గురి కావడంతో జుక్కల్ మండల ప్రజలు భయం గుప్పెట్లో రోజులు గడుపుతున్నారు. కూతవేట దూరంలో పోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికీ దారుణ హత్యలు కావడం గమనార్హం. బిచ్కుంద సర్కిల్ పరిధిలో బిచ్కుంద మండలంతో పాటు మద్నూర్, జుక్కల్, పెద్ద కొడప్‌గల్ మండలాలు వస్తాయి. మద్నూర్, జుక్కల్ మండలాలు సరిహద్దు రాష్ట్రాల్లో ఉండడంతో ఇతర రాష్ట్రాల నేరస్తులు మండలాల్లోకి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. అదేవిధంగా జుక్కల్ మండలంలో కల్తీ కలు ఏరులై పారుతుంది. పలువురు ఆస్పత్రిపాలైన సంఘటనలున్నాయి. ముఖ్యంగా జుక్కల్ మండలం పెద్దఎడ్గి గ్రామంలో కృత్రిమ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. జుక్కల్ మండలంలో మట్కా దందా చాప కింద నీరులా సాగుతుంది. జుక్కల్ మండలానికి పక్కనే దేగ్లూర్ ఉండడంతో మట్కా నిర్వాకులు జుక్కల్ ప్రజలతో సంబంధాలు పెట్టుకుంటున్నారు. బిచ్కుంద సర్కిల్ పోలీస్ బాస్‌కు సర్కిల్ పరిధిలో సమస్యలు చాలా ఉన్నాయి. నూతన సర్కిల్ పోలీస్ బాస్ రవికుమార్ జుక్కల్ ప్రజలకు రక్షణ కల్పిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.



బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యలు స్వీకరిస్తున్న రవికుమార్

'రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేస్తాం'

తాడ్వాయి, జూలై 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రతి రైతుకు సరిపడే యూరియాను పంపిణీ చేస్తామని తాడ్వాయి మండల వ్యవసాయ అధికారి నర్సింలు అన్నారు. ఈయన సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ రైతులు అధిక యూరియా వాడడం వలన భూసారం తగ్గుతుందని తెలిపారు. యూరియా మోతాదుకు మించి వాడితే చీడపీడల బాధ ఎక్కువ పెరుగుతుందని రైతులకు సూచించారు. రైతులు ఎకరానా రెండు, మూడు బస్తాలు వాడితే సరిపోతుందని తెలిపారు. ఇంకా సరిపడే యూరియా రావలసి ఉందని అన్నారు



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు ప్రతి రైతుకు సరిపడే యూరియా పంపిణీ చేస్తామని అన్నారు. ఇంకా అదనంగా 11మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని దీనిని త్వరలోనే తెప్పిస్తామని తెలిపారు. అలాగే రైతులు నానో యూరియాను వాడి భూసారాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం మండల తహసీల్దార్ శ్వేత మాట్లాడుతూ అధిక యూరియాతో ఎన్నో అనర్థాలు వస్తాయని తగిన మోతాదులో రైతులు యూరియాను వాడాలని ఉన్నారు. ఇందులో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ రావు సీడీసీ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శివాజీ, అధికార ప్రతినిధి షౌకతలి మాజీ సర్పంచ్ సంజీవ్ రాజేశ్వరరావు ఏఈవోలు శ్రావణ్ కుమార్, అశోక్, చైతన్య, రమ్య, హారిక, సతీష్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించేనా?

(5వ పేజీ తరువాయి)

ఉన్నాయి. ఇందులో పలు గ్రామ పంచాయతీలకు ఇప్పటికీ పక్కా భవనాలు లేక శిథిల భవనాల్లో, అద్దెభవనాల్లోనూ కొనసాగుతున్నాయి. మరో రెండు నెలల్లో స్థానిక ఎన్నికలు జరిగి పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాలు కొలువు దీరనున్నాయి. జిల్లాలోని పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ మంత్రి సీతక్కను ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సైతం పక్కా భవనాలు లేక అద్దె గదుల్లోనే కొనసాగుతున్నాయి. జిల్లాలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏళ్ల తరబడి ఈ పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ కాకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ లేకుండా పోవడంతో పేద, మధ్య తరగతి పిల్లలకు గర్భిణులకు సేవలు అందడం లేదు.

అరకొర వైద్యసేవలు

జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి వైద్యవిధాన పరిషత్‌లో ఉన్నప్పుడు మెరుగైన వైద్యసేవలు అందాయని మెడికల్ కళాశాలగా మార్చిన తర్వాత ప్రస్తుతం పర్యవేక్షణ అస్తవ్యస్తంగా మారి సరైన సేవలు అందడం లేదని రోగులు పేర్కొంటున్నారు. ఆసుపత్రికి వస్తున్న గర్భిణులకు అవసరం లేకున్నా బయటకు పరీక్షల నిమిత్తం పంపడం, శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని రోజుల తరబడి వేచి ఉండేలా చేసి ప్రైవేట్ ఆసుపత్రుల వైపు వెళ్లేలా చేస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ఇక రాత్రి పూట ఆసుపత్రికి వస్తున్న వారికి వైద్యసేవలు గగనమే. వైద్యవిధాన పరిషత్‌లో ఉన్నప్పుడు డ్యూటీ వైద్యులు అందుబాటులో ఉండేవారు. ప్రస్తుతం ఏ డాక్టర్ ఎంత సేపు డ్యూటీలో ఉంటున్నారనేది ఎవరికీ తెలియడం లేదు. ఊ అంటే నిజామాబాద్, హైదరాబాద్‌కు రిఫర్ చేస్తుండడంతో చేసేది లేక ప్రైవేట్ ఆసుపత్రుల వైపు ప్రజలు వెళ్లాల్సి వస్తోంది.

కామారెడ్డిలో తాగు నీటి సమస్య

కామారెడ్డి పట్టణ కేంద్రంలో వేసవి ముగిసినప్పటికీ కూడా తాగునీటి సమస్య తగ్గడం లేదు. ఇప్పటికీ పలు ప్రాంతాలకు రెండ్రోజులకోసారి తాగునీటి సరఫరా అవుతోంది. అనుకున్నమేర పెద్ద వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందలేదు. దీంతో పట్టణవాసులు మునిసిపాలిటీ తాగునీటిపైనే ఆధారపడాల్సి వస్తోంది.

ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. అమృత్‌స్కీం కింద పనులు కొనసాగుతున్నా వాటిని త్వరగా పూర్తి చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు. అదేవిధంగా సంవత్సరాల తరబడి కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డిలో సమీకృత మార్కెట్ భవన నిర్మాణాలు అసంపూర్తిగానే ఆగిపోయాయి. ఈ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

విద్యార్థులు మంచి బాటలో నడవాలి

రాజంపేట, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని ఆర్గొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం బసవేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజనాలు చేసినట్లు ఎంఈవో పూర్ణచందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పచ్చటి వాతావరణంలో శ్లోకాలు చదివిస్తు ఆలయ నిర్మాణ చరిత్రలపై విద్యార్థులకు తెలియజేసి ప్రతి ఒక్కవిద్యార్థి భక్తి శ్రద్ధలతో మంచి బాటలో నడవాలని భక్తి పట్ల కొన్ని విషయాలు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుందకు తగ్గిన ఎంపీటీసీ స్థానాలు

బిచ్కుంద, జూలై 14(ఆంధ్రజ్యోతి): బిచ్కుంద మండలానికి ఎంపీటీసీ స్థానాలు తగ్గినట్లు ఎంపీడీఓ గోపాల్ తెలిపారు. గతంలో బిచ్కుంద మండలానికి 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా బిచ్కుంద పట్టణం మున్సిపాలిటిగా ఏర్పడడంతో నాలుగు స్థానాలు తగ్గినట్లు తెలిపారు. బిచ్కుంద మండలంలో ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన మార్పు నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

మొక్కలు పెంచి మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

బిచ్కుంద, జూలై 14(ఆంధ్రజ్యోతి): మొక్కలు పెంచి మన ఆరోగ్యాన్ని కాపాడుకుందామని మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు కవిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌రాంరెడ్డి, నాగనాథ్, గంగాధర్, నాగనాథ్‌పటేల్, అశోక్,రాజుపటేల్, మార్కెట్ కమిటి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

మద్నూర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న సీట్లలో విద్యార్థులను భర్తీ చేయడానికి మంగళవారం గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గంగాకిషోర్ తెలిపారు. 6, 7, 8వ తరగతుల్లో మిగిలిన ఖాళీల సీట్ల కోసం 128 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

కౌలురైతు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

గాంధారి, జూలై 14(ఆంధ్ర జ్యోతి): మండలంలోని ముదెల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు హన్మాండ్లు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5లక్షల నష్టపరిహారం, ఉద్యోగహామీ, ఇల్లు నిర్మాణానికి డబ్బులు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మోహన్‌యాదవ్, సాయిలు, రాజయ్య, పల్లె కాశీరాం, పోకల రాములు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

సదాశివనగర్, జూలై 14(ఆంధ్రజ్యోతి):అనుకోని సందర్భాలలో ఆత్మీయులు దూరమైనప్పుడు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ ఇర్షాదుద్దీన్ సోదరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే ఇర్షాద్‌ను సోమవారం పరామర్శించారు. చైర్మన్ సోదరి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ రూపేందర్‌రెడ్డి, గాదారి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

రాజంపేట, జూలై 14(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్‌బీఎస్‌కే వైద్యబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు హరీష్‌గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్నవారికి మందులు అందించడం జరిగిందని తెలిపారు.కొంతమందిని నిజామాబాద్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయండి

కామారెడ్డిటౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి):పెండింగ్‌లో ఉన్న ఫీజురియింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదలచేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రజినికాంత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సుమారు 8 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లను ఫీజు రియింబర్స్‌మెంట్‌ను పెండింగ్‌లో పెట్టి విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా స్కాలప్‌షిప్‌ను పెండింగ్‌లో పెట్టిందని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయిన విడుదల చేస్తేది అనుకుంటే విద్యార్థులకు మొండిచేయి చూపుతుందని అన్నారు. సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు అప్లయ్ చేసుకుంటున్నారని సంవత్సరానికి రూ.3 వేలకోట్ల చొప్పున మూడు సంవత్సరాలకు సుమారు రూ.9 వేల కోట్ల వరకు పెండింగ్‌లో పెట్టడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అరుణ్, నాయకులు స్టాలిన్, మణికంఠ, రాహుల్‌నితిన్, నవీన్, సాయిప్రకాష్‌గౌడ్, మణిరజ్, రాఘవ, ప్రభు,అర్జున్,సాయి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ భూమిని సర్వే చేయండి

రాజంపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రభుత్వభూమిని కబ్జాచేసిన వ్యక్తి నుంచి సర్వే చేసి గుండారం గ్రామపంచాయతీకి అప్పగించాలని సోమవారం ప్రజావాణిలో గ్రామస్తులు వినతి పత్రం అందించారు. గుండారం గ్రామంలో గుండ్ల చెరువు శిఖం భూమికి సంబంధించిన ప్రభుత్వ భూమి దాదాపు నాలుగు నుండి ఐదు ఎకరాల భూమిని గ్రామానికి చెందిన వ్యక్తి స్వాధీనం చేసుకుని పంట పండిస్తున్నాడని తెలిపారు. కబ్జాకు గురైన భూములను కాపాడుకునే బాధ్యత గ్రామస్తుందరిపై ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

గాంధారి, జూలై 14(ఆంధ్రజ్యోతి): గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్టడి మెటిరియల్‌ను కళాశాల ప్రిన్సిపల్ గంగారాం అందించారు. విద్యార్థులకు స్టడి మెటిరియల్ ద్వారా తెలుగులో 99 మార్కులు సాధించవచ్చని మెటిరియల్ ఉచితంగా అందజేసిన తెలుగు లెక్చరర్ లక్ష్మన్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మన్,విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కారం

జుక్కల్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ మారుతి తెలిపారు. జుక్కల్ మండల ప్రజలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జుక్కల్ నుంచి ఫిర్యాదులు అందితే వాటిని గుర్తించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ప్రజావాణిలో పాల్గొన్న ఏపీవో రాము ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

లింగంపేట, జులై 14 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని ముస్తాపూర్ వద్ద సోమవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేసి పేండింగ్ చాలన్లు రూ.6వేలు వసూలు చేసినట్లు ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపేవారికి, లైసన్స్‌లు లేకుండా వాహనాలు నడిపేవారికి, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపేవారికి జరిమానాలు విధించినట్లు ఆయన తెలియజేశారు. వాహన దారులు తప్పని సరిగా ఆర్టీఏ నిబందనలను పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్ల రాజుతో పాటు సిబ్బంది ఉన్నారు.

ప్రజావాణికి అధికారుల డుమ్మా

లింగంపేట, జులై 14 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట తహసీల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి అధికారులు హాజరు కావడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజావాణికి మండలంలోని అన్ని శాఖల అధికారులు ఉదయం 10.30గంటలకు హజరుకావల్సి ఉండగా 11గంటలైనా కేవలం ఎంపీడీవో ఎంపీవో, ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్‌లు మాత్రమే హజరయ్యారు. మిగతా శాఖల అధికాలు రాకపోవడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహసీల్దార్‌ను వివరణ కోరగా తనకు భూభారతి విచారణకు వెళ్లాల్సి ఉన్నందున తనకు ప్రజావాణి మినహా ఇంపు ఉందని ఇతర అధికారులు హజరు కావాలని ఆయన తెలిపారు. ఇతర శాఖల అధికారులకు తప్పని సరిగా హజరుకావాలని ఆదేశాలు జారి చేస్తానని ఆయన తెలియజేశారు.

దోమకొండలో చక్కెర తీర్థం

దోమకొండ , జూలై 14(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని చాముండేశ్వరీ ఆలయ ఆవరణలో మాహంకాళి బోనాల పండుగ సందర్భంగా సోమవారం చక్కెర తీర్థం ఘనంగా జరిగింది. దోమకొండ మండలకేంద్రంతో పాటుగా మాచారెడ్డి, భిక్కనూరు, కామారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్, మహారాష్ట్ర, సిరిసిల్ల ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రతి సోమవారం శివరాం మందిర్ ఆలయ ఆవరణలో జరిగే వారంతపు సంతను బాముండేశ్వరీ ఆలయ ఆవరణలో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని వసతులు ఏర్పాటు చేవారు. దోమకొండ ఎస్సై ప్రవంతి ఆధ్వర్యంలో పోలీసులు గట్టీబందోబస్తును నిర్వహించారు. అమ్మవారికి కట్నకానుకలుగా వచ్చిన చీరలను ఆలయ కమిటీ ప్రతినిధులు వేలం వేశారు.

వనాలు పెంచుకోవడానికి భూమి ఇవ్వండి

కామారెడ్డిటౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి):ఈత ,తాటి చెట్లు పెంచుకోవడానికి 10 ఎకరాల భూమి ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ అన్నారు.సోమవారం జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈత,తాటి చెట్ల పై నుండి పడి మరణించిన గీతకార్మిక కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తెలిపారు. అర్హులైన వారికి టీఎఫ్‌టీ లైసెన్స్‌లు, గుర్తింపుకార్డులు, పెన్షన్లు మంజూరుచేయాలని అన్నారు. 560జీవో ప్రకారం ఈత,తాటి చెట్ల పెంపకంకు 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని లేనిచో కొనివ్వాలని తెలిపారు.శాంపిల్ల పేరుతో కల్లుదుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నారాగౌడ్, శంకర్‌గౌడ్, సాయాగౌడ్,రవీందర్‌గౌడ్, బస్వగౌడ్, రమేష్‌గౌడ్, హన్మగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన అలయ్ బలయ్‌ని విజయవంతం చేయండి

భిక్కనూరు, జూలై 14(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 27న కామారెడ్డి జిల్లాకేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన అలయ్‌బలయ్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భిక్కనూరు మాజీ ఎంపీపీ తోగరి సుదర్శన్ కోరారు. సోమవారం మండలకేంద్రంలో బహుజన అలయ్ బలయ్ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యే రమణారెడ్డి, ఎంపీ సురేష్‌షెట్కార్, ఎమ్మెల్యేలు, తదితరులు హాజరుకాన్నున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొంద రాజ్‌కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఒట్టెంకి బాల్‌రాజు, గౌరవ అధ్యక్షుడు గ్యార చంద్రం, ఆయామండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - కన్నప్ప
ప్రియా 70 - 8 వసంతాలు
ప్రియా 35 - కుబేరులు

బాన్సువాడ

మహేశ్వరి - ఓ భామ అయ్యో రామ
వెంకటేశ్వర - సూపర్‌మ్యాన్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

